
# పడిపోయిన గుళ్ళు ఓడిపోయిన దేవుడు

పాంచాలి



కృష్ణా నదికి కుడిప్రక్కన ప్రాచీన జీర్ణదేవాలయం ఒకటుంది దానిని ఏనాడో చోళులు కట్టించారని పాడుపడిపోయికూడా ఒక శతాబ్దం దాటిందని అంతా అనుకుంటారు.

మధ్య మధ్య ఎవరో బైరాగులు రావడం ఒకటి రెండునాళ్లుండడం వెళ్ళిపోవడం. వాళ్ళకుమాత్రమే ప్రస్తుతం దాని ఉపయోగం.

ఆ దేవాలయం మాన్యాలన్నీ ఊరు పెద్దలు పంచుకొని నందిని, లింగాన్ని వదిలివేశారు.

దేవుని మహత్తుకు నిదర్శనంగా గర్భగుడి మిగిలి ఆశ్చర్యంలో ముంచుతుంది చూపరులను.

అలాంటి దేవళంలోకి ఎవరో స్వాములవారు తన శిష్యగణంతో దిగారు.

ఆయన ఆ ఊళ్ళో కాలుమోపకముందే ఆయన యొక్క కీర్తిప్రతిష్టలు ఆ ఊరు నడిబొడ్డులోనికి ప్రాకి వంటఇళ్ళవరకూ కథలూ గాథలుగా అల్లుకున్నాయి ఆయన్ను గూర్చి ఆయన శక్తిసామర్థ్యాల గూర్చిన ఎన్నో ఉన్నాయి మచ్చుకు...

ఆయనెక్కడో హిమాలయాపర్వతాల్లో ఎన్నో యేళ్లు తపస్సు చేసి వచ్చాడట. ఆయన్ను చూస్తే అలా అనిపించదు. 30, 35 యేళ్ళ వయస్సులో ఉన్నట్టుగాఅనిపిస్తుంది ఆయనసిద్ధుడని వయస్సుతో నిమిత్తం లేదని దానికి అతీతుడు అంటారు.

పిల్లలులేనివాళ్ళకు పిల్లలు పుట్టిస్తాడట. చిటికెడు విభూతితో ఏటవతల తాటాకులపాలెంలో ఒక స్త్రీకి కవలపిల్లలు. ఆడా మగా పుట్టారట.

నూతులపాడులో సీతారామయ్యకు బొల్లివ్యాధట స్వాములవారు మట్టిదీసి అలా మంత్రించి యిస్తే అది పంచదారగా అయ్యిందట. దాన్ని అతని ఒంటికి కాస్త రాసి నోట్లో చిటికెడువేసి అరచేతిలో కాస్త పోసి మూడు రోజులు మూడుపూటలు పైకి పూయమని నోట్లో చిటికెడు వేసుకోమని యిచ్చి ఆయన దారిన ఆయన వచ్చేశాట్ట, నాలుగోరోజుకు మందూ కనిపించలేదు. ఒంటిమీద వ్యాధీ కనిపించలేదు. యిప్పుడాయన వొంటిమీద తెల్ల మచ్చన్నది దీపంపెట్టి వెదకినా కానరాదట!

అలాగే కిష్టాయిపాలెం కరణంగారి కొట్టంలో కుక్కి మంచంమీద పడున్న కళ్ళులేని కబోదిని చూచి ఆకాశానికి చేయి చాపి "హే భగవాన్! ఈ ముసలికి కాస్త లోకం చూపించరాదా!" అన్నాట్ట. అంతే అరచేతిలో నీరూరింది. ఆ నీళ్ళతో కొట్టంలోని ముసలి కళ్ళు కడిగి ముఖం కడిగి కాసిని నీళ్లు నోట్లో పోసి. "ముసలీ! యిక చూడు" అన్నాట్ట. అంతే ఆమెకు కళ్లు వచ్చాయి. అలాగే లేచి ఆయన కాళ్ళమీదికి ఒరిగిపోయి "నీవు దేవుడివి అందిట.

"నాదేం లేదు అంతా దైవ నిర్ణయం" అని శిష్యులను వెంటపెట్టుకొని వెళ్ళిపోయాట్ట.

వైకుంఠపురంలో కంఠేశావుగారి పినతల్లి కూతురు కాలు పడిపోయి పదేళ్ళనిట్టి లేవలేకుండా ఉంటే అక్కడకు వెళ్ళిన స్వామిగారు ఉత్త చేతులతో ఆమె కాళ్ళు క్రిందనుంచి పైదాకా ఒక్కసారి తడిమి "లే తల్లీ నీ నడకకు ఈ లోకం చాలదు" అన్నాట్ట! అంతే అనాటినుండి ఈనాటి వరకూ కూర్చున్న పాపాన పోలేదట ఆమె.

ఆయన తామ్రాన్ని భస్మం చేస్తాట్ట. నవరత్నాలను భస్మం చేస్తాట్ట. ఇంకా బంగారాన్ని భస్మం చేయడం ఒక లెక్కలోనిదేం కాదు. ఆయన ఒకటి చేస్తాడు ఒకటి చేయలేడు అనేది లేదు. ఆయనకేది కాదో, ఏది లేదో! అనేది లేదట. ఆయన్ను చూడవచ్చిన వారి ముఖంచూచి వచ్చిన పని చెపుతాట్ట

ఆయన మక్కలగుంట తాలూకా నక్కలపాలెంలో ఉండగా ఊరుపెద్ద అటుగా ఎదురువస్తే ఆయన్ను యెగాదిగా చూచి. "పెదకాపూ! నీ వ్యవహారాలన్నీ సరిచూచుకో ఎందుకైనా మంచిది" అన్నాట.

"ఏమిటి? స్వామీ!" అని కాపు కాళ్ళమీద పడి అడిగాట్ట.

'అదంతే! అంతకన్నా నీ కనవసరం. వెళ్ళిరా!' అని వెళ్ళిపోయాట్ట. అంతే ఆ తెల్లవారలేదట కాపుకు. రాత్రి హాయిగాతిని పడుకున్నాడు. తెల్లారి లేవలేదు. 10 గంటల వేళలో పాడెలేచింది యింటిముందు. అంతటి త్రికాలజ్ఞుడు ఆయన అంటారు.

ఒకసారి బెంగుళూరు తాయారుగారికి ఉన్నట్టుండి ఉత్తరం రాశాట. అందులో "తాయారూ! ఈ రాత్రికి నీ యింట్లో దొంగలు పడ తారు జాగ్రత్త" అని. పోస్టువాళ్ళ అశ్రద్ధవల్ల ఒకరోజు ఆలశ్యంగా చేరింది. ఉత్తరంచూచి ఇనప్పెట్టె తెరిస్తే యేముంది? అంతా ఖాళీచేసి ఉంది. వాళ్ళు లబోదిబోమని ఆయనగారి అడ్రసు విచారిస్తే స్వాములవారు అయ్యన్నపేటలోని నియ్యాన్నగారింట ఉపదేశంలో ఉన్నారు. వాళ్ళక్కడకుచేరి జరిగింది చెప్పి. "అయ్యా! సొమ్ముపోతేపోయింది. నగలు

పోతేపోయాయి పాతికమంది ప్రాణాలుపోయే వస్త్రాలుకూడా పోయాయి" అన్నారు. స్వామిగారు రెండు క్షణాలు కళ్ళు మూసికొని ఒక్క క్షణం ఆకసంవంక చూచి" మైసూరులో కన్నంబాడి కట్టమీద కావేరి వంతెనకు దిగువ నాలుగో స్తంభం ప్రక్క దక్షిణంగా వెదకండి మీ అదృష్టం రెండురోజుల్లో అక్కడకు చేరాలి" అన్నారట. మరునాటి రాత్రి వెళ్ళి ఎవ్వరో నగలూ వస్త్రాలూ దొరికాయి సౌమ్ముమాత్రం అందింది గురు.

ఇలా ఒకటేమిటి ఆయన మహత్తులు కోకొల్లలు ఆయన శిష్యులకు ఒకో మహత్తు చూపుతుంటే వాళ్ళు నోళ్ళెల్లపెట్టి కళ్ళు బైర్లుకమ్మి చూచే వాళ్ళట. ఆయనను ఎవరు ఆహ్వానించినా రారు. ఎవరి దగ్గరా పనీ తీసుకోరు. ఆయనిష్టం ఉంటే వస్తారు ఇష్టమయితే చెబుతారు. లేదా మానేస్తారు. ఒకోసారి ఒకో ఊరుకు అనుకోకుండా శిష్యులను బయలుదేరమని బయలు దేరతారు. ఆయన ఏ ఊళ్ళోకి దిగినా ఏదోఒక మహత్తు కోసం మహత్తు జరగాలనేనట.

గత వేసంగిలో పోరంకిలో ఉండగా ఉన్నట్టుండి కాలువకు పోయి నీళ్ళు త్రాగడం మొదలెట్టారట. అదే దోసిళ్ళు దోసిళ్ళు అలా దాదాపు అరగంట తాగారట. చూచేవాళ్ళు శిష్యులు అంతా ఆశ్చర్యపోయి అలాగే నిలబడి పోయారట ఆయన చేస్తున్నది అర్థంగాక. ఆయన గట్టుకు యెక్కాక "ఏమిటి స్వామీ!"అనడిగారట శిష్యులూ. ప్రక్కవాళ్ళు.

"అఁ! యేం లేదు! పిల్లలు నీటికోసం అల్లాడిపోయారు అందుకని" అన్నారు అప్పటి కెవ్వరికీ అర్థం కాలేదు. ఆ తర్వాత అర్ధగంటకు అరుమైళ్ళ దూరంలో ఉన్న గుత్తిపాలెం. చిత్తుగా ఎరుకురావు ప్రేమయ్యింది. సగం ఊరు తగులబడ్డ తర్వాత హఠాత్తుగా యెక్కడి ఇళ్లు అక్కడ ఆరిపోయాయట! ఎవరో నీళ్ళుపోసి ఆర్పినట్టుగా చప్పగా చల్లారాయి. ఫైరింజన్లవాళ్ళువచ్చి ముక్కుల మీద వేళ్ళు వేసుకున్నారట వాళ్ళు క్కాపీలివ్వడానికి వచ్చిన ఊరు పెద్ద చెబుతుండగా స్వాములవారు తల ఊపారుగాని అది తన మహత్మ్యం అనలేదు. పోరంకిలోవారంతా ఆశ్చర్యానికి లొంగిపోయారు. స్వాములవారు అంత నీరు ఎందుకు త్రాగారో తెలుసుకొని.

అలాంటి స్వాములవారు అనుకోకుండా పిల్వకుండా ఆదేవాలయంలో విడిదారంటే ఊరువాడా ఏకమయింది. భజనలూసభలూ జరపాలని ఊరంతా ఒక ప్రక్క చందాలు వసూలుచేస్తున్నారు.

పెద్దలు స్వాములవారిని సంప్రదించారు. అంతా విని వారన్న దొక్కటేముక్క...

"నాయనా! నాకోసం మీరేమీ చేయవద్దు బదా ఒక్క విషయం ఆలోచించండి ఏదో నాలాంటి అబ్బాయిలు వచ్చినప్పుడు దైవాల్ని తలచి ఆ తర్వాత మరచిపోవడంగా, మీ సంసారులకు అలవాటయ్యింది. అది మంచిదిగాదు. మీరు మీ గ్రామం పదికాలాలపాటు బాగుండాలంటే ఈ జీర్ణ శైవాలయాన్ని పునరుద్ధరించండి. అది మాకెంతో ఆనంద దాయకం. అందినంత

# రత్నాలరాసులు

## "సూర్యుని క్రింద నూతన మైనది"

మహా జ్ఞానియైన సొలొమోను రాజు ఈ విధంగా వ్రాశాడు. "సూర్యుని క్రింద నూతన మైన దేదియు లేదు" ఇది అనుభవంతో కూడిన సూక్తి. ఈ సూక్తి ముక్తావళికి అంతర్యం—ఆలోచిస్తేనేగాని తెలియదు కొన్నివేల సంవత్సరాల క్రితం ఈ మాటలు వ్రాయబడ్డాయి. నేటికిని అవి సజీవంగా నిలిచాయి. మానవ శాస్త్రీయ, వైజ్ఞానిక పరిజ్ఞానం పెరుగుతున్న ఈ దినాల్లో, సూర్యుడు పైగా నుండుటచే, సూర్యునికి క్రొత్తదంటూ ఏమియు లేదు. విశ్వాంతరంలో మానవుని ప్రయాణం - చంద్రమండలముపై మానవుని తొలి అడుగులు ఊహకికి మానవుడు వూహించరాని కార్యాలు అయినా, సూర్యునికి యివి యేవియు క్రొత్తవికాదు. కాని ఒక్కటుంది. క్రొత్తది. అదే సూర్యునికి పైగా నున్న క్రీస్తుప్రభువు ఆత్మ ప్రవేశించిన మానవుని హృదయం. సూర్యుని క్రింద క్రొత్తది నూతన హృదయం.

మహానుభావు లెందరో జన్మించారు. ఎన్నో సూక్తులు చెప్పారు. ప్రేమ, సమాధానము. ఐక్యత-యివి ఈనాటి బోధలు కాదు. సృష్టి ఆరంభంనుండి వినవస్తున్నాయి. ప్రేమ కలిగియుండమంటున్నారు. ప్రాంతీయ తత్వ భేదాలు మానమంటున్నారు. బోధలు అధికంగానున్నాయి. ఆచరణాలు తక్కువ. ఎదుటవార్ని మనవలె ప్రేమించలేక పోతున్నాం దీన్ని గూర్చే క్రీస్తుప్రభువు ఈవిధంగా అన్నాడు "మీ పరలోక మందున్న మీ తండ్రికి కుమారులైయుండునట్లు మీ శత్రువులను ప్రేమించండి, మిమ్మును హింసించువారి కొరకు ప్రార్థన చేయుడి."

మనం శత్రువులను ప్రేమించటం — వారి కొరకు ప్రార్థించటం — అనుకొన్నంత సులభమైన విషయాలు కాదు. ఒకసారి ప్రయత్నించి చూడండి. మీ ప్రేమ ఏవిధంగా వుంటుందో-ఏ రీతిగా పరిణమిస్తుందో, శత్రుత్వం పెరుగుతుందేగాని ప్రేమ స్ఫురించదు— జనించదు—దానికి కారణం లేకపోలేదు.

మానవుని హృదయం మార్పునొందక పోవుటయే! తీర్మానాలు—నిర్ణయాలు—మానవుణ్ణి మంచిగా చేయలేవు. మంచిగా చేయగల శక్తి ప్రభువుకు వున్నది. "నీవు తిరిగి జన్మించాలి అని ప్రభువైన యేసుక్రీస్తు ప్రబోధించారు. అంటే ఏ హృదయం మారాలి నూతన పర్చబడాలి. క్రీస్తుప్రభువు సేవ అంతర్యం యిదే—"మారు మనస్సు నొందుడి పరలోక రాజ్యం సమీపించింది" అనాటి క్రీస్తు మాటలు- టికిని జీవం కలిగియున్నాయి. అనేకులు - దొంగలేమి, హంతకులేమి, వ్యభిచారులేమి-ఒక్కరేమి-ఆయన యొద్దకు వచ్చిన వారందరు నూతన జీవితాలు పొందారు. నూతన ఆత్మలతో తిరిగి వెళ్ళారు-నీతిగా జీవించారు జీవిస్తున్నారు.

ఏనాడైనా, నీ జీవిత అంతర్యాన్ని గూర్చి ఆలోచించావా? ఈ నూతన జీవితం పొందవలయునని ఆశించినట్లయిన, ఈ రోజే మాకు వ్రాయుము.

రానున్న వారం మీ కోసం మరొక రత్నాలరాశి

— యస్. యల్. విక్టరు

ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంట్లో కూర్చుని బైబుల్ పరిశోధనమీద చక్కటి సర్టిఫికేటు పొందాలన్నా, బైబుల్‌కి సంబంధించిన అందమైన, విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కారుమీద మీ అడ్రస్‌తో స్పష్టంగా వ్రాయండి. పోస్టు ఖర్చులుకూడా మావే.

ఇదీ అడ్రస్
ఎస్. జాన్ డేవిడ్
నిరీక్షణ
పోస్టు బాక్సు : 12
చిలకలూరిపేట. గుంటూరు(జిల్లా)

29 th Gospel Message Inserted by
S. John David, Post Box No. 12. Chilakaluripet, Guntur Dt.

వరకు భక్తికోటి చేత మేంకూడా సాయం చేయిస్తాం యిటు చూడండి ఈ దేవాలయం మూల విరాట్ అనాదు అగస్త్యమహామునులచేత ప్రతిష్ఠింపబడింది అందువల్లనే. అది పశ్చిమ దేశాభిముఖం దాని ప్రాబల్యం మీకు తెలియదు" అన్నారు.

అంతే అందరూ తలా ఒక ముక్క పెంచి హెచ్చించి ఊళ్ళోకెళ్ళేప్పటికే స్వాములవారు మన ఊరు వచ్చింది దేవాలయాన్ని ఉద్ధరించడానికట! అన్నది ఆనోట ఆనోట ప్రాకి ఆ శివార్లన్నిటికి చేరిపోయింది.

స్వాములవారు ఆ దేవాలయంలో విడిసి వారం జరిగింది. జనం తండోపతండాలుగా రావడం సాగించారు. భక్తులు వారితత్పరతను ఆవేశంగా తెలియపరచారు ఏనాడో ఆరిపోయిన దేవాలయంలో దీపాలు వెలిగాయి. అర్చకులు తయారయ్యారు. చందాలు సంఖ్యల్లో వసూలయ్యింది. దానికో పెద్దను నియమించారు. లెక్కాడొక్కా చూసుకోడానికి దేవుని మాన్యాల సంగతి ఆలోచించే వాళ్ళు ఆలోచిస్తున్నారు. తినేవాళ్ళను తిన్నవాళ్ళను పట్టుక కక్కించాలన్న ఆలోచనలు వేరే సాగుతున్నాయి.

రోగులు వచ్చి వారి వారి వ్యాధులకు స్వామిజీ యిచ్చే విభూతిని గ్రహించుకొని పోతూనే ఉన్నారు.

పిల్లలు లేనివాళ్ళు పిల్లలకోసం మరికొందరు మహాభక్తులు విభూతి పెండెకట్లతో స్వాములవారిని క్షణం వదలకుండా స్వర్ణయోగం గురించి దాని వస్త్రినియోగం గురించి ప్రశ్నిస్తూనే ఉన్నారు.

దానికి స్వామీజీ

"నాయనా! అవి మాలాటి బైరాగులకు గాని. మీలాంటి సంసారులకు యోగ్యంగాదు. అయినా నాకు స్వర్ణయోగం తెలియదు" అన్నట్టుగా అంటున్నారు గాని దానిని గూర్చి భక్తులకు అసలైన మాట అందించనేలేదు అజ్ఞానుల కందిస్తారా.

భక్తులు సామాన్యులా! ఆయనకు తెలియకుండా ఉంటుందా మనకింకా అంత భక్తి కుదరలేదనుకుంటున్నారు. అనుకొని శిష్యులను అడుగుతున్నారు.

శిష్యులు "అలా అనుకోకండి గురువుగారికి స్వర్ణయోగం రాకపోవడం ఏమిటి! అసలు ఈపూర ఈ దేవాలయోద్ధరణలోవుండి ఊరుకున్నారుగాని" అని గురువుగారి శక్తి సామర్థ్యాలు వారికి చెపుతూనే ఉన్నారు.

ఈవిధంగా జరుగుతుండగానే ఇరుగు పొరుగు వారంతా ఆ జీర్ణశివాలయ ప్రదర్శనానికి బండ్ల మీద వచ్చి దర్శించుకొని వెళుతున్నారు. సగం పనిలోనే అలా ఉంటే యిక పూర్తయ్యాక ఆ శివ మహాత్మ్యాన్ని ఎలా ఆపేట్టు.

ఆ రోజు సహస్ర ఘటాభిషేకం జరిగింది. స్వాములవారు దగ్గరుండి అంతా నిర్వహించారు. గ్రామ గ్రామాలవారంతా అక్కడే వున్నారు. ఆ రేయంతా శివపురాణాల గాథలను భక్తులకు హరిదాసులు, పురాణకర్తలు గానంచేసి వినిపించారు. సందడి సందడిగా అంతా జరిగిపోయింది. అలసిపోయిన జనం విశ్రాంతి తీసుకున్నారు.

తెల్లవారింది. దేవాలయ ప్రాంగణంలో స్వాములవారు వారి శిష్యగణం ఒక్కరుకూడా లేరు. "ఏమయ్యారు? ఏమయ్యారు?" అని అంతా రభసపడ్డారు.

భక్తులు "ఆయన యెప్పుడూ అంతే ఆయన వచ్చిన పని ముగిసింది వెళ్ళిపోయారు. తిరిగి ఏ దేశంలో ఏ గ్రామంమీద దయ కలుగుతుందో అక్కడికి పిల్వకుండానే వెళ్తారు. చెప్పకుండానే తప్పుకుంటారు" అన్నారు.

అంతలో ఎవరో వచ్చి "నంది తల తిరిగి ఉంది" అన్నారు. "ఏదో అపచారం జరిగింది. స్వాములవారుకూడా లేరే. ఏం చేసేట్టు? ఏం అపచారం జరిగిందో!" అంటూ — అంతా భయంగా భక్తిగా ఆత్రంగా అక్కడకు చేరారు. "ఏదో మహాపరాధమే" అని సమర్థించారు కొందరు. చుట్టూ జనం చేరి "అయ్యో! అయ్యో!" అంటూ మరీ చుట్టూ తిరుగుతున్నారు.

నంది దేవుని తల తలక్రిందులుగా ఉండి కొమ్ములు క్రిందకి ముట్టె పైకి వుంది

చుట్టూచేరి చూస్తున్న కుతూహలురులో కొంటె కుర్రవాడు తిరిగి ఉన్న నంది తలను త్రిప్పాడు అది తిరిగిపోయింది. అంతా ఆశ్చర్యచకితులై నంది తలను తలా ఒక చుట్టు త్రిప్పారు. నంది తల పూర్తిగా వూడి చేతికి వచ్చేసింది. లోపల నంది కడుపు అంతాడొల్లగా ఖాళీగావుంది ఏమిటా! యిది అని అంతా కడుపులోకి తొంగిచూశారు అందులో రెండు బిళ్ళలు చేతికి అందకుండా లోపలగా మెరుస్తు ఉన్నాయి. ఒక కుర్రాడు నందికంఠంలోనికి తల పోనిచ్చి వెలికి తీశాడు. అందరి కళ్ళు బైర్లు కమ్మాయి. అవి పాతనాటి బంగారు నాణాలు ఒక్కొటి ఒకటిన్నర తులం బరువుగలవి.

ఎవరికి వారు వాటిసంగతి నాకు తెలిసిఉంటేనా అనుకున్నారుకాని బయటికనలేదు. అంతావెళ్ళి "వెదకండి ఆ సాములోర్ని పట్టుకోండి" అన్నారు. ఇదా! జీర్ణ దేవాలయోద్ధరణా" అన్నారు కొందరు పడిపోయిన గుళ్ళో దేవుడలాగే ఉన్నాడు. అంతా చూస్తూ మళ్ళీ వస్తులుండాలి గాబోలు దేవుడు.

★

## ఇదీ భారతం

దేశంలో 50 వేల మంది ఇంజనీర్లు నిరుద్యోగులుగా వున్నారు.

* * *

కలకత్తాలో 10 లక్షల మంది జనాభా మురికిపేటలలో నివసిస్తున్నారు. వీరిలో నూటికి 70 మంది క్షయవ్యాధితో బాధపడుతున్నారు.

* * *

గోవా బీచిల్లో హిప్పీల నగ్నవిహారాలకు వ్యతిరేకంగా 30 మంది మహిళలు గోవాలో నిరసన ప్రదర్శనలు జరిపారు.

* * *

ధన్ బాద్ మార్కెట్ ప్రాంతంలో కొంతమంది విద్యార్థులు యిద్దరు యువతులను మానభంగం చేశారన్న కారణంగా జరిగిన సంఘర్షణలో 13 మంది మరణించారు. ఈ దుర్ఘటనలను పురస్కరించుకొని పోలీసులు ధన్‌బాద్ పాలిటెక్నిక్ హాస్టలు విద్యార్థులు 400 మందిని అరెస్టు చేశారు.

* * *

ప్రత్యేక తెలంగాణావాదులను సంతృప్తి పరచేందుకై ఒక తెలుగు సాంఘికచిత్రంలో ఆంధ్రప్రదేశ్ సమైక్యతను ప్రబోధించే ఒక గీతాన్ని, సంభాషణలనూ ఒక రీలుపొడుగు కత్తిరించి పారవేయవలసి వచ్చిందట!

మన ఆనందమునకు పరమావధి పూర్ణారోగ్యము, నిరోగమయిన శరీరము ఆనంద నిలయము. వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము- వాటితో పోరాడి గెల్చుటకు
అంబేశ్వర ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)
హెడ్డాఫీసు: మారుటేరు, ప.గో.జిల్లా, (ఆం.ప్ర)
వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖింపుడు
బ్రాంచిఆఫీసు: విజయవాడ, బీసెంటిరోడ్డు, L.I.C. ఆఫీసు ఎదురుగా.